శ్రీ మహాగణాధిపతయే నమః　　శ్రీ గురుభ్యోనమః　　శ్రీ మహాసరస్వత్యై నమః



శ్రీ ప్రణవపీఠాధిపతి, త్రిభాషామహాసహస్రావధాని

అభినవశుక, ప్రవచననిధి

# బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గురుదేవులు

అందించిన

# శ్రీ దేవీ పూజా విధానము : నవరాత్రి దీక్షలు



# మరియు దేవీ భాగవతం పారాయణ విధి విధానం

## శరన్నవరాత్రులు మరియు వసంతనవరాత్రుల పూజా విధానము

- ॐ శ్రీ మద్దేవీ భాగవతంలోనూ, మార్కండేయ పురాణంలోనూ, శ్రీ దుర్గా సప్తశతిలోనూ, తక్కిన పురాణాలలోనూ శరన్నవరాత్రులు ఎలా జరుపుకోవాలో ఆ కాలంలో జగదంబను ఎలా అర్చించాలో వ్యాసమహర్షి వివరించారు.
- ॐ చండీపూజలో పాల్గొనని వాని జన్మ వృథా.
- ॐ మానవుడై పుట్టాక ఈ పూజలలో పాల్గొని తీరాలి.
- ॐ అమావాస్య నాటికే సర్వవస్తువులూ సమకూర్చుకొని, ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి దశమి వఱకు (శరన్నవరాత్రులలో) (అదే వసంత నవరాత్రులలో అయితే చైత్రశుక్ల పాడ్యమి నుండి నవమి వఱకు) జగదంబను అర్చించాలి.
- ॐ సూచన: ఈ విధానంతో ఎవరైనా ఇంటి వద్ద చేసుకోవచ్చును. కుదరనివారంతా ప్రణవపీఠంలో అర్చనలు చూసి తరించగలరు.

### అర్చనా విధానాలు

1. అమ్మవారిని ఉంచే మండపాన్ని తోరణాలతో అలంకరించాలి.
2. రాత్రికే అనగా అమావాస్య రాత్రికి నవరాత్రి పూజలు నిర్వర్తించేందుకు కావలసిన శ్రీ దేవీతత్త్వ విశారదులను పిలిపించి దీక్షగా కార్యక్రమం నిర్వర్తించమని వేడుకోవాలి.
3. ఆశ్వయుజ పాడ్యమినాడు ఉదయమేలేచి పవిత్ర స్నానం చేయాలి. మన ప్రణవపీఠం పూజలో పాల్గొనే వారైతే వారి వీలును బట్టి స్నానానంతరం పీఠానికి విచ్చేసి అర్చనలో స్వయంగా పాల్గొని తరించగలరు.

4. ఉదయమే పండితులకు దీక్షావస్త్రాలు - మధుపర్కాలు ఇచ్చి, (తొమ్మిది లేక అయిదు లేక ముగ్గురికి తక్కువ కాకుండా) పారాయణ ప్రారంభించమని కోరాలి
5. అమ్మవారిని వస్త్రాదులతో **అలంకరించాలి.** అమ్మవారిపాదాల వద్ద నవార్ణవ మంత్రంతో కూడిన యంత్రం తో స్థాపించాలి.
6. వేదికపై కుడి వైపు అనగా మనకు ఎడమవైపు కలశస్థాపన చేయాలి. కలశంలో పంచపల్లవాలు
    - రావి, జువ్వి, మేడి, మర్రి, మామిడి చిగుళ్ళు ఉండాలి.
    - కలశంలో నదీజలం, సువర్ణం, రత్నాలు వీలును బట్టి వేయాలి.
7. ముందుగా ఆచమనం చేయాలి. సంకల్పం చెప్పుట అయ్యాక పూజారంభం చేయాలి.
8. నవరాత్రులలో ఏకభుక్తం చేయగలిగితే చాల మంచిది.
9. నవరాత్ర వ్రత ప్రారంభ సమయంలో ఈ శ్లోకం చెప్పుకోవాలి.

    శ్లో|| కరిష్యామి వ్రతం మాతః, నవరాత్రమనుత్తమమ్ |
    సాహాయ్యం కురుమే దేవి, జగదంబ మమాఖిలమ్ || (శ్రీమద్దేవీ భాగవతం 3వ స్కం., 26వ అ., 26వ శ్లో)

10. గురూపదేశమంత్రం జపించుకొని, సహస్రనామాలతో శ్రీచక్రాన్ని పూజించాలి, ప్రణవపీఠంలో రకరకాల సంపుటీకరణలతో శ్రీచక్రానికి శ్రీ లలితాదేవికి ప్రత్యేక అర్చనలు జరుగుతాయి నిత్యం పంచామృతాలు అర్చనకు ఉండాలి.
11. అమ్మవారి పూజలో గంధం, అగరువత్తులు, కర్పూరం, సుగంధ పుష్పాలు ఉండాలి.
12. అమ్మవారిపూజకు ఈ క్రింది పూవులుండాలి.
    - మందారం
    - గానుగపూలు
    - అశోకం
    - సంపెంగ
    - గన్నేరు
    - మాలతి
    - బిల్వపత్రాలు
    - తామరపూలు
    - కలువపూలు (ముఖ్యంగా నల్లకలువలు)
13. ప్రతిదినం వీలున్నంత వఱకు అమ్మకు నైవేద్యంలో ఉండవలసిన ఫలాలు

    1.కొబ్బరికాయ 2. నిమ్మ 3. దానిమ్మ 4. అరటిపళ్ళు 5. నారింజ 6. పనస 7. మారేడుకాయ
14. రోజూ కుమారీపూజ చేయాలి.
15. ఏడాది దాటిన పిల్ల మొదలుకొని పదకొండు సంవత్సరాలలోపు బాలికలకే కుమారీపూజ చేయాలి.
16. కుమారీపూజలో బాలికలకు అలంకారాలు, వస్త్రాలు, ఇవ్వాలి.

## నైవేద్యములు

1. పాడ్యమి నాడు ఆవునేతిని నైవేద్యం పెట్టి, విప్రునకుదానం ఇవ్వాలి. ఫలితం: రోగాలు తొలగుతాయి.
2. విదియ నాడు అమ్మవారికి పంచదారతో అభిషేకం, నివేదన. ఫలితం: దీర్ఘాయువు కలుగుతుంది.
3. తదియ నాడు పాలతో అభిషేకం, నైవేద్యం. ఫలితం: దుఃఖాలు తొలగుతాయి.

4. చతుర్థి నాడు అప్పాలు - అభిషేకం, నైవేద్యం. ఫలితం: మన పనులలో విఘ్నాలు కలగవు.

5. పంచమి నాడు అరటిపళ్ళు - నైవేద్యం, అభిషేకం. ఫలితం: తెలివితేటలు పెరుగుతాయి.

6. షష్ఠి నాడు తేనెతో అభిషేకం, నైవేద్యం. ఫలితం: సుందరరూపం మధుర స్వరం లభిస్తాయి.

7. సప్తమి నాడు బెల్లంతో అభిషేకం - నైవేద్యం. ఫలితం: శోకనాశనం

8. అష్టమి నాడు జీడిపప్పుతో అభిషేకం, కొబ్బరికాయ నైవేద్యం. ఫలితం: తాపాలు తొలగుతాయి

9. నవమి నాడు పేలాలతో అభిషేకం, నైవేద్యం. ఫలితం: ఈ లోకంలో సుఖజీవనం, స్వర్గం వంటి ఉత్తమగతులు

10. దశమి నాడు నువ్వులతో అభిషేకం, నైవేద్యం. ఫలితం: యమభయం తొలగుతుంది.

## పిండి వంటల నైవేద్యాలు

| | |
|---|---|
| పాడ్యమి | పెసరపప్పు, మిరియాలు, జీలకఱ్ఱ, నేయి, మున్నగు వానితో తయారు చేయబడిన పులగం. |
| విదియ | దధ్యన్నము - (దధ్యోదనము అనగా పెరుగుతో పోపు పెట్టబడిన అన్నము) |
| తదియ | గుడాన్నము - (చక్కెర పొంగలిలో పంచదారకు బదులుగా బెల్లం వాడితే అది గుడాన్నము) |
| చతుర్థి | నేతిఅన్నం - దీనిని స్నిగ్ధౌదనము అంటారు. రుచికి పోపు పెట్టవచ్చును. కాని నూనె వాడరాదు. |
| పంచమి | పాయస్నానం 4 లీటర్లపాలలో ఒక కిలో బియ్యం పోసి జీడిపప్పు కిస్మిస్ మున్నగునవి వేసి తయారు చేయాలి. |
| షష్ఠి | పులిహోర |
| సప్తమి | పులిహోర, పాయసం |
| అష్టమి | దధ్యన్నము, పాయసం |
| వవమి | గుడాన్నం, దధ్యన్నము, పాయసం, పులిహోర (శక్తినిబట్టి) |
| దశమి | పాడ్యమి నుండి నవమి వఱకు చెప్పబడిన పదార్థాలన్నీవారి శక్తికొలది |

# దేవీ భాగవతం పారాయణ విధి విధానం

(దేవీ భాగవత మహిమలో చెప్పిన పద్ధతి)

ॐ ఈ విధానాన్ని "నవాహ దీక్ష" లేదా "నవాహ యజ్ఞం" అంటారు.

ॐ దేవీ భాగవతాన్ని తొమ్మిది రోజులు పారాయణ చేయాలి.

ॐ ఇంట్లో కానీ, తీర్థ స్థలంలో కానీ, గుడిలో కానీ తొమ్మిది రోజులు 18,000 శ్లోకాల దేవీ భాగవతమును పారాయణ చేస్తే దానికి "నవాహ యజ్ఞం" అని పేరు.

ॐ ఇలా చేయడం వల్ల గయ,కాశీ వంటి క్షేత్రాలు తిరిగిన, గంగ వంటి పుణ్య నదులలో స్నానం చేసిన ఫలితం పొందుతారు.

### నియమాలు

కలశ స్థాపన, ఊరి పొలిమేర దాటకూడదు, బ్రహ్మచర్యం, దీక్షా కంకణం కట్టుకోవాలి, కోపం పనికి రాదు. యథాశక్తి అమ్మవారిని పూజించాలి.

## పారాయణ విధానం

- ॐ మొదటి రోజు - 1వ స్కంధం పూర్తిగా చదవాలి.
- ॐ రెండవ రోజు - 3వ స్కంధం 25వ సర్గ వరకు చదవాలి.
- ॐ మూడవ రోజు - 3వ స్కంధం 25వ సర్గ నుంచి 4వ స్కంధం 11వ సర్గ వరకు
- ॐ నాల్గవ రోజు - 5వ స్కంధం ప్రారంభ సర్గ వరకు చదవాలి.
- ॐ ఐదవ రోజు - 6వ స్కంధం పూర్తిగా చదవాలి.
- ॐ ఆరవ రోజు - 8వ స్కంధం పూర్తిగా చదవాలి.
- ॐ ఏడవ రోజు - నవమ స్కంధం పూర్తిగా చదవాలి.
- ॐ ఎనిమిదవ రోజు - 10వ స్కంధం పూర్తిగా చదవాలి.
- ॐ తొమ్మిదవ రోజు - 11వ మరియు 12వ స్కంధాలు పూర్తిగా చదవాలి.
- ॐ అమ్మవారిని యథాశక్తి పూజించాలి. ఈ పద్ధతిలో తొమ్మిది రోజులు పారాయణం చేయడం వల్ల ఈ జన్మలోనే ముక్తి పొందుతారు.

## శుక్ర సంహిత

| దినము | నుండి | వరకు |
|---|---|---|
| మొదటి దినము | 1వ స్కంధం - 1వ అధ్యాయం | 3వ స్కంధం - 3వ అధ్యాయం |
| రెండవ దినము | 3వ స్కంధం - 4వ అధ్యాయం | 4వ స్కంధం - 8వ అధ్యాయం |
| మూడవ దినము | 4వ స్కంధం - 9వ అధ్యాయం | 5వ స్కంధం - 18వ అధ్యాయం |
| నాల్గవ దినము | 5వ స్కంధం - 19వ అధ్యాయం | 6వ స్కంధం - 18వ అధ్యాయం |
| ఐదవ దినము | 6వ స్కంధం - 19వ అధ్యాయం | 7వ స్కంధం - 18వ అధ్యాయం |
| ఆరవ దినము | 7వ స్కంధం - 19వ అధ్యాయం | 8వ స్కంధం - 17వ అధ్యాయం |
| ఏడవ దినము | 8వ స్కంధం - 18వ అధ్యాయం | 9వ స్కంధం - 28వ అధ్యాయం |
| ఎనిమిదవ దినము | 9వ స్కంధం - 29వ అధ్యాయం | 10వ స్కంధం-13వ అధ్యాయం |
| తొమ్మిదవ దినము | 11వ స్కంధం - 1వ అధ్యాయం | 12వ స్కంధం-ముగింపు వరకు |

సర్వం శ్రీ గురుచరణారవిందార్పణమస్తు బలం గురోః ప్రవర్ధతాం లోకాః సమస్తాః సుఖినో భవంతు